తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-24-సెప్టెంబర్-2025 | సంపుటి:3 | సంచిక:119 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in



# నా జన్మ ధన్యమైంది

- సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునర్నిర్మాణం చేపట్టే అవకాశం నాకు దక్కింది
- ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం
- ప్రజా జీవితంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిసారీ సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదాలు తీసుకుంటున్నా..
- మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు ఇవ్వాలి
- కుంభమేళా స్థాయిలో జరిగే ఈ మహాజాతరకు కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులను విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ.. మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కుంభమేళా స్థాయిలో జరిగే ఈ మహాజాతరకు జాతీయ గుర్తింపునివ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులను విడుదల చేయాలని కోరారు. వచ్చే ఏడాది ప్రారంభంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై మేడారంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం జరిగిన సభలో సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణ ప్రణాళిక నమూనాను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునర్నిర్మాణం చేపట్టే అవకాశం దక్కడంతో నా జన్మ ధన్యమైంది. ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం. ప్రజా జీవితంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిసారీ సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదాలు తీసుకుంటున్నా. గతంలో పాలకులు ఆలయ అభివృద్ధిపై వివక్ష ప్రదర్శించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి సందర్భంలోనూ ఆనాటి పాలకులకు విజ్ఞప్తి చేస్తూ వచ్చాను. వారేదో దాన, ధర్మమిచ్చినట్టుగా తాత్కాలిక పనులతో సరిపెట్టారు. తాను ఇక్కడి నుంచే పాదయాత్ర బయలుదేరా. ఆదివాసీలే ఈ దేశానికి మూల వాసులు. దొరల పాలనను అంతం చేసి ప్రజా పాలనకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టాం. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రణాళిక అందించింది. బడుగు బలహీన వర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినప్పుడు సరిపోవని ఆదివాసీ, గిరిజన ప్రాంత వాసులు చెప్పినప్పుడు ఐటీడీఏ ప్రాంతాల్లో వారికి అదనంగా ఇండ్లు ఇచ్చాం.

ప్రభుత్వం అమలు చేసే ఏ కార్యక్రమమైనా ఆదివాసీలకు ఇవ్వాల్సిన వాటా, కోటా ఇవ్వాల్సిందే. దశాబ్దాలుగా వారికి అన్యాయం జరిగింది. వాటన్నింటినీ సరిదిద్దాలని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్లపై
# కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

- తెలంగాణ ప్రభుత్వానికి కవిత డిమాండ్
- స్థానిక ఎన్నికల ముందే కులగనన వివరాలు ప్రకటించాలన్న కవిత
- గ్రామ పంచాయతీల వారీగా వివరాలు వెల్లడిరచాల్సిందేనని డిమాండ్




(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు.

మిగతా 2లో..

## హైదరాబాదులో మహిళపై
# హత్యాచారం..

- కిస్మత్‌పూర్‌లో మహిళ హత్య కేసును ఛేదించిన సైబరాబాద్ పోలీసులు
- ఇద్దరు ఆటో డ్రైవర్లు, ఒక కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన అధికారులు
- మహిళపై మొదట కారు డ్రైవర్, తర్వాత ఆటో డ్రైవర్లు అత్యాచారం
- ప్రతిఘటించడంతో కర్రలతో కొట్టి చంపేసిన కిరాతకులు
- సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకున్న పోలీసులు
- అరెస్టయిన ముగ్గురికీ నేర చరిత్ర ఉన్నట్లు వెల్లడి



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన 32 ఏళ్ల మహిళ కిడ్నాప్, సామూహిక అత్యాచారం, హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు ఆటో డ్రైవర్లు, ఒక కారు డ్రైవర్‌తో సహా మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారం రోజుల క్రితం మహిళ మృతదేహం లభ్యం కాగా, పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నారు.

మిగతా 2లో..

# ఆయుధాలు అప్పగించాలి..

- మల్లోజుల వేణుగోపాల్‌కు మావోయిస్టు కేంద్ర కమిటీ హెచ్చరిక
- సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తం..



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని లేఖ రాసిన మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతిపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేక విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది.

మిగతా 2లో..

# ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

- పల్లెల్లో గులాబీల జెండాను ఎగురవేసేందుకు కృషి చేయాలన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను గడపగడపకూ వివరించాలన్న హరీశ్ రావు
- కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను గడపగడపకూ వివరించాలని సూచన



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి ఆధ్వర్యంలో మాజీ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడిరచాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలని హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎంతలా ఇబ్బంది పడుతున్నారో ప్రజలకు వివరించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రజలపై
# పన్నుల భారం మోపింది

- ఎంపీ రఘునందన్‌రావు

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):



విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర స్వామి ని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఇవాళ (మంగళవారం) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు.

మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక





# నా జన్మ ధన్యమైంది

(మొదటి పేజీ తరువాయి):

గద్దెలు, ప్రాంగణ అభివృద్ధి నిర్మాణం జీవితంలో వచ్చిన గొప్ప, అరుదైన అవకాశం. సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టడంతో జన్మ ధన్యమైంది. వాటి నిర్మాణంలో నిధుల సమస్య ఉండదు. ఆలయ ప్రాంగణ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం పూర్తి చేస్తుంది.

ఆదివాసీ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే ప్రణాళిక ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఇందులో వారిని భాగస్వాములను చేస్తున్నాం. సిమెంట్ కన్నా రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపడితే వేల ఏండ్లు ఉంటుంది. గొప్ప నగిశీలు, రాతి కట్టడాలతో రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని ప్రణాళికలు వేశాం. ఈ గొప్ప



కార్యక్రమంలో మీరంతా భాగస్వాములు కావాలి. ఆదివాసీ సోదరుల కోరిక మేరకు ఈ ప్రణాళిక తీసుకొచ్చాం. వచ్చే జాతర నాటికి కార్యక్రమాలు పూర్తి కావాలంటే రాత్రింబవళ్లు ఇక్కడ పనులు జరగాలి. ఆలయ అభివృద్ధితో పాటు జంపన్న వాగు నిర్మాణం, రహదారుల నిర్మాణాలపైన కూడా సలహాలు, సూచనలు తీసుకుంటాం.

రాబోయే వంద రోజులు ప్రతి వారం జిల్లా ఇంచార్జీ మంత్రి గారు ఇక్కడికి వచ్చి పనులను పర్యవేక్షించాలి. నిష్టతో స్వామి అయ్యప్ప మాల వేసుకున్న తీరుగా సమ్మక్క సారలమ్మ మాల ధరించిన రీతిలో పనులను పర్యవేక్షించాలి. పనులు పూర్తయిన తర్వాత మళ్లీ ఇక్కడ పర్యటిస్తా. మేడారం జాతరను ఈసారి అత్యంత అద్భుతంగా చేసుకుందాం. ఈ ఆదివాసీ కుంభమేళాను జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతున్నాం. కుంభమేళాకు వేల కోట్ల నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం మేడారం జాతరకు కూడా నిధులను మంజూరు చేయాలి. అందరం కలిసి ఒక మంచి సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యే వరకు కష్టపడి పనిచేద్దాం..'' అని పిలుపునిచ్చారు. ఈ సభలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణలోని గిరిజన ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఆదివాసీ ప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది

(మొదటి పేజీ తరువాయి):

కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించే లోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. ''బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది'' అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు.

## ఆయుధాలు అప్పగించాలి..

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండిరచింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు.` సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తం..

మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులుకోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత (అజ్ఞాత నేత) ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్టు ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు వివరించారు.

ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరులతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు 28 మంది కేంద్ర కమిటీ సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలివేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు వెల్లడిరచారు.

## హైదరాబాదులో మహిళపై హత్యాచారం..

(మొదటి పేజీ తరువాయి):

పోలీసులు వెల్లడిరచిన వివరాల ప్రకారం, ఈ కేసులో గులాం దస్తగిరి ఖాన్ (26), మొహమ్మద్ ఇమ్రాన్ (25) అనే ఆటో డ్రైవర్లతో పాటు మేక దుర్గా రెడ్డి అనే కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజులుగా కనిపించకుండా పోయిన బాధిత మహిళ, సెప్టెంబర్ 14న మద్యం మత్తులో ఉండగా కారు డ్రైవర్ దుర్గా రెడ్డి కంటపడిరది. ఆమెను మాటలతో నమ్మించి తన వాహనంలో ఎక్కించుకున్నాడు. ఆమెకు బీరు, బిర్యానీ కొనిచ్చి సత్మరాయ్‌లోని ఓ ఫంక్షన్ హాల్ సమీపంలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను ఆరాంఘర్ చౌరస్తా వద్ద పిల్లర్ నంబర్ 306 దగ్గర వదిలేసి వెళ్లిపోయాడు.

అక్కడే ఉన్న ఆటో డ్రైవర్లు దస్తగిరి, ఇమ్రాన్.. ఒంటరిగా ఉన్న మహిళను బలవంతంగా తమ ఆటోలో ఎక్కించుకున్నారు. కిస్మత్‌పూర్ బ్రిడ్జి వద్దకు తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించడంతో, నిందితుడు ఖాన్ కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి ఆమెను హత్య చేశాడు. తర్వాత మృతదేహాన్ని పొదల్లో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. రెండు రోజుల తర్వాత స్థానికులు కుళ్లిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు, సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ఘటనా స్థలానికి వెళ్లే మార్గాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఓ ఆటోలో మహిళను తీసుకెళుతున్న దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. వారిచ్చిన సమాచారంతో, మహిళను మొదట ఆరాంఘర్ వద్ద వదిలివెళ్లిన కారు డ్రైవర్ దుర్గా రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. విచారణలో తాను కూడా ఆమెపై లైంగిక దాడి చేసినట్లు దుర్గా రెడ్డి ఒప్పుకున్నాడు. అరెస్టయిన ముగ్గురు నిందితులపై గతంలోనూ దొంగతనాలు, దాడులకు సంబంధించిన పలు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.

## నిజామాబాద్‌లో భారీ దొంగతనం

### : 30 తులాల బంగారం చోరీ

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసుకున్న దుండగులు ఇంటి యజమానులు బయటకు వెళ్లి తిరిగి వచ్చేలోపు బీరువాలో ఉన్న బంగారు నగలు అపహరించారు. నాగారం ప్రాంతంలోని బ్రాహ్మణ కాలనీలో నివాసం ఉండే పవన్ శర్మ అనే వ్యక్తి సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి పూజలు చేసేందుకు బయటకు వెళ్ళాడు. రాత్రి ఆయన తిరిగి వచ్చేలోపు ఇంటి తాళం ధ్వంసం చేసి ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో అనుమానం కలిగి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి ఉండడంతో అందులో ఉన్న 30 తులాల బంగారు నగలు చోరీకి గురైనట్లుగా బాధితుడు పోలీసులతో తెలిపాడు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన సీఐ ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీంను రప్పించారు. చోరీ విషయం తెలియడంతో నిజామాబాద్ సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి ఘటనా స్థలానికి వెళ్లి చోరీ జరిగిన




తీరును పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఐదవ తాన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. నగరంలోని ఐదవటానికి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల వ్యవధిలో రెండు భారీ చోరీలు జరగడం పోలీసులకు సవాలుగా మారినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈనెల 18వ తేదీన బాబన్ సహా పహాడి ప్రాంతంలోని ఓ ఇంట్లో సైతం దుండగులు కిటికీ గ్రిల్ తొలగించి ఇంట్లోని పది తులాల బంగారు నగలతో పాటు సుమారు పది లక్షల వరకు కరెన్సీ నోట్లు ఎత్తుకుపోయిన విషయం తెలిసిందే. ఐదు రోజుల క్రితం జరిగిన చోరీలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపినప్పటికీ అందులో ఇంకా ఎలాంటి పురోగతి రాలేద సమాచారం.

## మరో ఐదురోజులు అతిభారీ వర్షాలు..!

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో ఇప్పటికే వర్షాలు దంచికొడుతున్నాయి. జోరుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభిస్తున్నది. వర్షాలకు వదరలు పోటెత్తుతున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది వాయువ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్ ఉత్తర ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 7.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీర ప్రాంతాలు, ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతం నుంచి తెలంగాణ మీదుగా ఒడిశా వరకు ద్రోణి కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 1.5



కిలోమీటర్లు, 3.1 కిలోమీటర్ల వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26న ఏపీ తీరాన్ని ఆనుకొని వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. 27న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో తెలంగాణలో అతిభారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. శుక్రవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది.

## కాంగ్రెస్ ప్రజలపై పన్నుల భారం మోపింది

(మొదటి పేజీ తరువాయి)

గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు



# బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావును కలిసిన వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** తెలంగాణ బిజెపి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన దేవకి వాసుదేవరావును వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా నాయకులు మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ, తెలంగాణలో బిజెపి ఒక బలమైన శక్తిగా అభివృద్ధి చెందుతోంది. రాబోయే రోజుల్లో పార్టీ ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపడుతుంది. నాకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణ, పారదర్శకతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను, అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీ నిధుల వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యం. కార్యకర్తల శ్రమ, ప్రజల సహకారం సమర్థవంతంగా వినియోగించబడేలా నేను కట్టుబడి పని చేస్తాను. ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా, పార్టీ క్రమశిక్షణ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తాను. దేవకి వాసుదేవరావు తన సమీక్షలో, ప్రజలతో అనుసంధానం బిజెపి బలానికి మూలం. పార్టీకి తోడ్పాటు అందించే ప్రతి ఒక్కరు మన బలమైన స్తంభాలు. మీడియా కూడా ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో ఒక శక్తివంతమైన వేదిక. జర్నలిస్టుల సమర్థ సహకారం ఉండటం మాకు ఆనందంగా ఉంది అని జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి భద్రయ్య, టి. సంతోష్ చక్రవర్తి, నూకల రామచంద్ర మూర్తి, వందనపు సామ్రాట్, వందనపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఐఎన్టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలు.!

**సత్తుపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణ సింగరేణి ప్రాంతంలో ఐఎన్టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ మహమ్మద్ రజాక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, జేవీఆర్ సిహెచ్‌పి ప్రాంతాల్లో ఫిట్ కార్యదర్శులు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సాధారణ ఉద్యోగిగా సింగరేణిలో చేరిన రజాక్ క్రమంగా ఎదిగి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని ప్రశంసించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహకారంతో కార్మిక సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఏ ఇబ్బంది వచ్చినా రజాక్ ముందుండి పరిష్కరించే నాయకుడని తెలిపారు. సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్ కమ్యూనిటీ హాల్, ఇండోర్ స్టేడియం, పోచమ్మతల్లి దేవాలయం వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో రజాక్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. తన కుటుంబ సభ్యులు స్థాపించిన మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, సామాగ్రి అందజేయడం వంటి సామాజిక సేవలు చేస్తున్నారు. ఆ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డుతో సత్కరించిందని వక్తలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాల్లో రజాక్ ప్రజాసేవ చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నామని పాల్గొన్న నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగప్రకాశ్, సీతారామరాజు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, నాయకులు పొట్టి కిరణ్, రామచందర్, మురళి, ఆవునూరి రాజేశ్వరరావు, డి.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, కోటేశ్వర్, నజీర్, అన్వర్, అజ్మత్, శ్రీనాథ్, అరుణ్, దేగలరాజు, ధనాలరాము, నరేష్, బావు రమేష్, అశోక్, డి.రమేష్, బాజీ, సాహెబ్ కరీముల్లా, రావుల చంద్రశేఖర్, శెట్టిపల్లి నవీన్, దొడ్డపల్లి రమేష్, ఈర్ల నగేష్, బండి రామకృష్ణ, మురళి, రెడ్డి, బషీర్, చారి, మోహన్లాల్ కోరి, అజయ్, సందీప్, గుండె రమేష్, లక్ష్మణరావు, సుభాని తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

**ఉప్పల్/మేడ్చల్, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉప్పల్, మేడ్చల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీలు మందుముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి, సీనియర్ నేత బూపతి రెడ్డి లు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో మహేందర్ రెడ్డి చేసిన సేవలు విశేషమని, ఆయన ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అభినందించారు. పట్నం మహేందర్ రెడ్డి ఆరోగ్యంగా ఉండి, మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. అలాగే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని వర్గాలను సమానంగా ముందుకు తీసుకువెళ్లే విధానంలో పట్నం మహేందర్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.





# సంపూర్ణ ఆరోగ్యం.. పరీక్షలతో సాధ్యం

## కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**గౌతమ్ నగర్, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఆధునిక యుగంలో వేగవంతమైన జీవన శైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం అత్యంత అవసరమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. "సమయానికి పరీక్షలు చేయించుకుంటూ, వైద్యులను సంప్రదిస్తూ ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని ఆమె పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రారంభించిన 'స్వాస్థ నారీ - సశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమం కింద మల్లికార్జున నగర్ లోని ఏకలవ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో రెండు రోజులపాటు ప్రత్యేక వైద్య శిబిరం మంగళవారం ప్రారంభమైంది. ఈ శిబిరంలో మహిళల కోసం విస్తృత స్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వాటిలో: విటమిన్‌బి 12, విటమిన్‌డి పరీక్షలు, మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, చెవి, ముక్కు, చర్మం, దంతం, గొంతు, మానసిక రుగ్మతల పై ఓరల్ సర్వే, మూత్రపోష సంబంధిత ఇన్ఫెక్షన్లు, ఫెల్విక్ ఇన్ఫ్లమేటరీ సమస్యలు నెలసరి సమస్యలు, సంతాన సమస్యల పై ప్రత్యేక పరీక్షలు బుధవారం రెండవ రోజు గైనకాలజీ పరీక్షలతో పాటు మరిన్ని ముఖ్యమైన పరీక్షలు చేపడతామని వైద్యురాలు డాక్టర్ రాధా తెలిపారు. కార్పొరేటర్ సునీత రాము యాదవ్ శిబిరంలో పాల్గొని మహిళల ఆరోగ్య పరిస్థితుల ను పరిశీలించారు. "ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుంది. అందుకే మహిళలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి" అని ఆమె హితవు పలికారు. శిబిరం అనంతరం గుర్తించిన వ్యాధుల ప్రకారం ఉచితంగా మందుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, నర్సులు చురుకుగా పనిచేశారు. బీఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్ సహా స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.





# ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు మేలు కమిషనర్ వెంకట్ రెడ్డి

**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాలు అపారమైన ఉపయోగాన్ని చేకూరుస్తాయని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో బస్టాండ్ ప్రాంగణం లో మెడ్చల్ మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ – "ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపకుండా, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి. నేటి పరిస్థితుల్లో వైద్య ఖర్చులు అధికంగా ఉన్న తరుణంలో ఈ శిబిరాలు పేదలకు నిజమైన వరంగా నిలుస్తున్నాయి" అని అన్నారు. పరీక్షలు, చికిత్సలు: ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ టెస్టులు: కంటి, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యల పరిశీలన థైరాయిడ్, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతులు వంటి సమస్యల నిర్ధారణ మహిళల కోసం గర్భసంచి సమస్యల పరీక్షలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు: మోకాళ్లు, నడుము నొప్పులు ఊపిరితిత్తుల సమస్యల వంటి విభాగాల్లో సేవలు అందించారు. అదనంగా, అవసరమైన మందులను అక్కడికక్కడే ఉచితంగా పంపిణీ చేశారు. గణాంకాలు: 165 మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. 32 మంది రోగులను ప్రత్యేక ఆపరేషన్లు, పరీక్షల కోసం మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వారికి పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు, చికిత్సలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో మెడ్చల్ జిల్లా బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, దమ్మాయిగూడ మాజీ కౌన్సిలర్, ఆర్‌జికె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగళపూరి వెంకటేష్, పోతురాజు రాములు, ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్, ఎస్‌సి సేల్ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, వైద్యులు డా. సుధీర్, డా. లహరిక, డా. నేహా, డా. రాందాస్, మార్కెటింగ్ ఇంచార్జ్ కుమారస్వామి, నాగార్జున, సునీల్, కుమార్, రాంబాబు, మున్సిపల్ సిబ్బంది, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలు వైద్యులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక ఉద్యమం ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి

- ప్రముఖ పత్రిక విలేఖరికి ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడి బెదిరింపులు.
- పత్రికలో పేరు రాయనందుకు ఫోన్లో దుర్భాషలు.

**హసన్ పర్తి. సెప్టెంబర్ 23(తెలంగాణ ముచ్చట్లు):** హసన్ పర్తి మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ నాయకుడి ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుడి పై కేసు నమోదైనట్లు హసన్ పర్తి సిఐ చేరాలు తెలిపారు. హసన్ పర్తి పోలీసులు తెలిపిన ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతిలో విలేకరిగా విధులు నిర్వహిస్తున్న కందుకూరి సంజీవ్ కు ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు ఆరేపల్లి పవన్ ఈనెల 16న రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో ఫోన్ చేసి నేను ఎన్నో ఉద్యమాలు చేశానని నా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తే నా పేరు ఎందుకు రాయలేదు అంటూ ఎవడో సోమన్నను హైలైట్ చేసి రాశావంటూ మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి సోయి లేకుండా అమర్యాదగా ప్రవర్తించడమే కాకుండా ఇష్టం వచ్చినట్లు నోటితో చెప్పలేని బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడని అంతేకాకుండా మీ పత్రికలో నా పేరు ఎందుకు రాయలేదు అంటూ అంబేద్కర్ ను తెచ్చిందే నేను సమాజాన్ని చదివింది నేనే మీరంతా నన్నే మొక్కాలంటూ హుకుం జారీ చేస్తూ నీ ఇంటికి వచ్చి నీ అంత చూస్తానని బ్లాక్మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేశాడని పోలీసులు తెలిపారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చీరలు పేర్కొన్నారు.



# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో ప్రతిభ చాటిన గుగులోతు సౌమ్యకు సీఎం అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో విశేష ప్రతిభ కనబరుస్తూ ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు అందుకున్న తెలంగాణ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సౌమ్య ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గుణ, సంబంధిత అధికారులు హాజరయ్యారు.



# నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ నాయకులు గడ్డం శీను

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు:** ఇటీవల అకాల వర్షాలతో చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన చాట్ల మరియదాసు ఇల్లు పూర్తిగా దెబ్బతినడం జరిగింది. ఆ ఇంటిని వారి కుటుంబాన్ని నాగిలిగొండ గ్రామం బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయిన మరియదాసు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరినారు. అలాగే మండలంలో ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత లో గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చాట్ల.సురేష్, చాట్ల.భగవాన్, షేక్.షరీఫ్, చాట్ల.పెద్ద రాధయ్య, మామిళ్ల గోపాల రావు, అయినాల.రమేష్ మరియు గ్రామస్తులు కలిసి పరామర్శించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్-23, తెలంగాణ ముచ్చట్లు;** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మూడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం విద్యార్థినులు, వైద్య శాఖ ఉద్యోగినులు, సిబ్బంది, అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.




# లంబాడీ భేరికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మద్దతు

**లంబాడీ హక్కుల రక్షణకు బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 26న భేరి సమావేశం**

**వనపర్తి,సెప్టెంబర్23(తెలంగాణ ముచ్చట్లు):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లంబాడీ కమ్యూనిటీ హక్కుల కోసం పోరాటానికి మద్దతు ప్రకటించారు. లంబాడీ భేరి సమావేశంలో ఆయన లంబాడీల రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, భూముల పట్టాలు మరియు ప్రత్యేక గ్రామ పంచాయతీలను కాపాడే దిశలో స్పష్టమైన సూచనలు చేశారు. సన్నాహక సమావేశంలో జిల్లా ఎస్.టి. సెల్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు, జాతృ నాయకులు పాల్గొన్నారు. లంబాడీల పోరాటం ఆదివాసులకు వ్యతిరేకం కాదని, ఎస్.టి. జాబితా నుంచి లంబాడీలను తొలగించాలన్న ప్రయత్నాలను బీ.ఆర్. ఎస్. పార్టీ అంగీకరించదని మాజీ మంత్రి హెచ్చరించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, భేరికి పెద్ద సంఖ్యలో లంబాడీలు తరలివచ్చి తమ హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ప్రజలతో కలసి డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారి



**మల్లాపూర్, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మురుగు నీటి సమస్యలు పరిష్కారమయ్యే దిశగా భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక హాజరుతో ఈ పనులు ప్రారంభమయ్యాయి.నెహ్రూ నగర్ కాలనీ బ్లాక్-3లో రూ.8.5 లక్షలతో, బ్లాక్-2లో రూ.9.5 లక్షలతో, అశోక్ నగర్ కాలనీలో రూ.16 లక్షలతో ఈ పనులు చేపట్టనున్నారు. దీని ద్వారా సంవత్సరాలుగా స్థానికులు ఎదుర్కొంటున్న చేసిన మురుగు నీటి ఇబ్బందులు తగ్గి పారిశుద్యం మెరుగుపడనుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, జలమండలి డిజిఎం సతీష్, స్థానిక నాయకులు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించిన ప్రజలు, సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ పనులు పూర్తవుతున్న వెంటనే కాలనీలలో పారిశుధ్య పరిస్థితులు బాగా మెరుగవుతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## గిరిజన మోర్చా కొత్త అధ్యక్షుడు రవి నాయక్

# పదవి బాధ్యతలు స్వీకరణ



**చర్లపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా కొత్త పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసే కార్యక్రమం నాంపల్లిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ను గిరిజన మోర్చా నాయకుల తరఫున అభినందిస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో గిరిజన మోర్చా సీనియర్ నాయకులు అమర్ సింగ్ పవర్, ఉమామహేశ్వరి, మీ ఇస్లావత్, హరి నాయక్, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కిషన్ నాయక్, పడితియా నాయక్, సుధాకర్ నాయక్, వెంకట్ నాయక్ మరియు అనేక ఇతర ప్రముఖ నాయకులు పాల్గొని, రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం తనవారి ప్రాతినిధ్యం మరియు మద్దతును ప్రకటించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, కొత్త పదవీ బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ గిరిజనుల సమస్యలు, వారి హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తారని, మద్దతుగా నిలబడతారని తెలిపారు. అలాగే, సమాజంలోని యువత, మహిళలు, గిరిజన సముదాయాల కలయిక ద్వారా రాష్ట్ర స్థాయిలో పలు సామాజిక, ఆర్థిక ప్రాజెక్టులు విజయవంతం కావడానికి పనిచేయనున్నట్టు ఆయన ఆలోచన వెల్లడించారు.కార్యక్రమం సౌహార్దమయంగా, గిరిజనుల ఉత్సాహభరితంగా ముగిసింది. స్థానికులు, నాయకులు తమ అభినందనలు వ్యక్తం చేసి, గిరిజన మోర్చా అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం కొనసాగించే కార్యాచరణకు పూర్ణ మద్దతు ప్రకటించారు.

# అభివృద్ధి పనులకు నిధులు కోసం జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతిపత్రం



## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

**కాప్రా,సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు అవసరమైన ప్రాథమిక వసతుల అభివృద్ధి కోసం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఐఏఎస్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కాలనీలలో రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీ లీకేజీలు, వీధి దీపాల సమస్యలు, అలాగే శుద్ధి చేసిన మంచినీటి సరఫరా కోసం కొత్త పైప్‌లైన్ అవసరం వంటి అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, జిహెచ్ఎంసి సమన్వయంతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.

# మానవత్వం చాటుకున్నా ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో ల అసోసియేషన్...



**మృతి చెందిన తోటి పిఆర్వో కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత....**

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** ఉరుకులు పరుగుల జీవితంలో నిత్యం తమతో పాటు కలిసి తిరిగిన మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ పిఆర్వో యూనియన్లు సభ్యులంతా కలిసి మానవత్వం చాటుకున్నారు. మండల పరిధిలోని తిమ్మారుపేట గ్రామానికి చెందిన ఇసంపల్లి క్రిష్ణ ఇటివలే అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమానికి ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వోల యూనియన్ జిల్లా అధ్యక్షుడు సింగారాపు శ్రీనివాస్ అద్వర్యం లో 32 వేల రూపాయలు యూనియన్ సభ్యులతో కలిసి క్రిష్ణ కూమారుడు కి మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీను మాట్లాడుతూ ప్రతి పిఆర్వో వృత్తిలో ఎన్ని సమస్యలు ఉన్న ధైర్యంగా ఎదుర్కొవాలని పిఆర్వో లు రౌండ్స్ కి వెళ్లేటప్పుడు హెల్మెట్ ద్విచక్ర వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. పిఆర్వో లకు ఏ ఇబ్బందులు ఉన్న తమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా గతంలో మరణించిన పిఆర్వో లకు సైతం తమ సంఘం అద్వర్యం లో ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామని తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ కమిటీ కి ఇసంపల్లి క్రిష్ణ కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు అభినందించారు. ముందుగా క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో అసోసియేషన్ సభ్యులు వల్లభనేని విజయ్, కంకణాల రామారావు, షేక్ జానీ పాషా, బానోతు కృష్ణ, ఆదెర్ల కళ్యాణ్, మధు, శివ,సంపత్ , రాజేష్, జవీద్,ఉదయ్, రత్నం, శ్రావణ్, నవీన్, పాల్గొన్నారు.




# జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాదిక్ అహ్మద్ నియామకం

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఖమ్మం పట్టణానికి చెందిన సాదిక్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ నియామకంతో సంస్థ సభ్యులు, కార్యకర్తలు, వివిధ మతపరమైన పండితులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సాదిక్ అహ్మద్, పలు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి, సంస్థ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషించారు. ఆయన క్రమశిక్షణ, సేవా భావం, సమాజ సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉన్నా నాయకుడిగా సహచరుల ప్రశంసలు అందుకున్నారు. తన నియామకంపై స్పందించిన సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ, “సంస్థ ఇచ్చిన ఈ బాధ్యతను నిజాయితీతో నిర్వర్తించి, సమాజానికి మరింత సేవ చేయడానికి కృషి చేస్తాను. జమాతే ఇస్లామీ హింద్ లక్ష్యాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరవేసి, శాంతి, సహనం, సేవా భావాలను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉంటాను” అని తెలిపారు. ఇదే సమయంలో పలు మతపరమైన పండితులు ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో సామాజిక, విద్యా, మానవతా రంగాల్లో జమాతే ఇస్లామీ హింద్ కార్యకలాపాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

# మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లును పరామర్శించిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**వేలేరు,సెప్టెంబర్23(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం పీచర గ్రామానికి చెందిన ఉమ్మడి ధర్మసాగర్ మండల మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు తల్లి కీర్తి సక్కుబాయి ఇటీవల మరణించగా మంగళవారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి పీచర గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్ల కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా సక్కుబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సక్కుబాయి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా హామీ ఇచ్చారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు నర్సింగరావు,గోవిందు సురేష్,కర్ర సోమిరెడ్డి,మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్,స్థానిక నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



# 'హవీలా' పద్యం అచ్చతెలుగులో జాషువా పద్యాన్ని పోలి ఉంటుంది

- విసి ఆచార్య వెలుదండ నిత్యానందరావు
- 'హవీలా' కు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తిపురస్కారం

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 23 , తెలంగాణ ముచ్చట్లు:** సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు 2024 విద్యాసంవత్సరానికి గాను ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత పాలపర్తి హవీలాకు పద్య రచన విభాగంలో కీర్తి పురస్కారానికి ఎంపికచేశారు. ఈ పురస్కారాన్ని హైదరాబాద్ లో మంగళవారం జరిగిన కీర్తి పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డాక్టర్ కె.వి వరప్రసాదరెడ్డి, విసి ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, గణపతిరెడ్డి ఎండి తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ వారి చేతులమీదుగా హవీలా అందుకున్నారు. ఈ సందర్భంగా విసి నిత్యానందరావు మాట్లాడుతూ.... హవీలా పద్యం అచ్చతెలుగులో జాషువా పద్యాన్ని పోలి ఉంటుందని అంతేకాకుండా పోతన శైలి ఆమె పద్యాలలో ఉట్టిపడుతుందని తెలిపారు. ఇలా మరిన్ని కవితా రచనలు చేసి మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హవీలాకు గతంలో మండలి ఫౌండేషన్ వారు ఆమె రచించిన ఆంధ్రయశోభూషణం ఖండ కావ్య సంపుటికి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పోటీలలో మొదటి బహుమతి అందుకోవడం అభినందనీయం. గుంటూరు సాహితీ సమాఖ్య 2017 లో 'ఉగాది పురస్కారం' అందజేసి సత్కరించింది. ఇవే కాకుండా రావి రంగారావు పురస్కారం, ప్రసన్న భారతి పురస్కారం హవీలా అందుకున్నారని తెలియజేశారు.



# మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఆధ్వర్యం లో జలమండలి ఎండీని కలిసిన బృందం

**ఏ ఎస్ రావు నగర్, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గ,డా. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఖైరతాబాద్‌లోని హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి కార్యాలయాన్ని సందర్శించిన బృందం, ఎండీ అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినారు.ఈ సందర్భంగా నగరంలోని పలు డివిజన్లలో తాగునీటి సరఫరా, పైప్‌లైన్ పగుళ్లు, కాల్వల వృధాగా నీరు పోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందులు వంటి ప్రజా సమస్యలను ఎండీ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రత్యేకంగా వేసవికాలంలో తాగునీటి కొరతను నివారించే చర్యలు, కాలనీలలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, మురుగునీటి శుద్ధి కేంద్రాల విస్తరణ వంటి అంశాలపై చర్చ సాగింది.ఎండీ అశోక్ రెడ్డి ప్రతినిధుల నుంచి వచ్చిన వినతులను ఆప్యాయంగా స్వీకరించి, ప్రజలకు తాగునీటి మరియు కాల్వల సంబంధిత సదుపాయాలు సమర్థంగా అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్-2 అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, బీఆర్ఎస్ నాయకులు ఎస్.ఎ. రహీమ్, వంజరి ప్రవీణ్ కరిపే తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చర్లపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గంలో వర్షాకాలంలో తరచూ ముంపు సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, శ్రీనగర్ మరియు కృష్ణారెడ్డి నగర్ కాలనీల్లో 550 మీటర్ల పొడవున స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ఏర్పాటు అవసరాన్ని వివరించారు.కాలనీలలో భారీ వర్షాల వల్ల తరచూ నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన కమిషనర్ రూ. 2 కోట్లు 85 లక్షల నిధులను మంజూరు చేశారు. అదే విధంగా సాయి నగర్ ఆర్చ్ నుండి టీ ఫైర్ వరకు, కృష్ణారెడ్డి నగర్ రోడ్ నం.1 మరియు రోడ్ నం.2 వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్‌కు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. తదుపరి చర్చలో, ఇటీవల చర్లపల్లి డివిజన్ పరిధిలో కురిసిన ఎడతెరిపిలేని భారీ వర్షాల వల్ల కాలనీలు ముంపుకు గురికాకుండా తక్షణ రక్షణ చర్యలు చేపట్టడం అవసరమని నిర్ణయించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన నానమ్మ కల ఫలించిన తల్లిదండ్రుల కృషి

- ఎంబిబిఎస్ సీటు సాధించిన మోక్ష
- హర్షం వ్యక్తం చేసిన బంధుమిత్రులు,గ్రామస్థులు

**రెంజల్,సెప్టెంబర్23(తెలంగాణ ముచ్చట్లు):** రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామం ఈ రోజు ఆనందంలో మునిగి తేలుతోంది. గ్రామంలోని ఒక సాధారణ నిరుపేద కుటుంబానికి చెందిన కిష్టాపురం మోక్ష, తన కలలను సాకారం చేసుకుని, అందరి హృదయాలను గెలుచుకుంది. నీట్ పరీక్షలో అద్భుతమైన ర్యాంకుతో అదిలాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన మోక్ష, తన నానమ్మ కలను నెరవేర్చి, తల్లిదండ్రుల కష్టానికి తగిన గౌరవాన్ని అందించింది.

**కలల సౌరభం...**

మోక్ష కథ ఒక సాధారణ గ్రామీణ బాలిక కథ కాదు.ఇది పట్టుదల, త్యాగం, మరియు స్ఫూర్తి యొక్క సమ్మిళిత గాథ. "మనవరాలిని చదివించి, గొప్ప స్థాయిలో చూడాలని" నానమ్మ ఎప్పుడూ కలలు కనేది. ఆ కలను నిజం చేయడానికి మోక్ష తల్లిదండ్రులు సతీష్ గౌడ్ మరియు మాధవి అహర్నిశలు శ్రమించారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా, వారు తమ కూతురి చదువుకు ఎలాంటి లోటు రాకుండా చూశారు. మోక్ష, తన కుటుంబం యొక్క ఈ త్యాగాన్ని గుండెలో దాచుకుని, చిన్నప్పటి నుండి లక్ష్యంపై దృష్టి సారించింది. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుకున్న ఆమె, ఎన్నో సవాళ్లను అధిగమించి, నీట్ పరీక్షలో అద్భుత ఫలితాన్ని సాధించింది. ఆమె విజయం విన్న గ్రామస్థులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. "చదువుల తల్లి" అని ప్రేమగా పిలుచుకుంటూ, ఆమెను అభినందనలతో ముంచెత్తారు.

**గర్విస్తున్న దూపల్లి గ్రామం**

దూపల్లి గ్రామంలో మోక్ష విజయం ఒక పండగలా మారింది.గ్రామ పెద్దలు,బంధుమిత్రులు ఆమెను ప్రశంసిస్తూ, "ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మోక్ష పట్టుదల గ్రామంలోని ప్రతి యువతీ యువకుడికి స్ఫూర్తి" అని అన్నారు. ఆమె విజయం గ్రామంలోని యువతకు ఒక సందేశాన్ని ఇచ్చింది.

**"కష్టపడితే, ఏ లక్ష్యమైనా సాధ్యమే."**

మోక్ష, తన విజయం గురించి మాట్లాడుతూ భావోద్వేగంతో ఇలా అన్నది: "నానమ్మ స్ఫూర్తి, తల్లిదండ్రుల మద్దతు లేకపోతే నేను



ఎంబిబిఎస్ సీట్ సాధించిన కిష్టాపురం మోక్ష

ఈ స్థాయికి చేరుకునే దాన్ని కాదు. పట్టుదల, కృషి ఉంటే ఏ కలనైనా నిజం చేసుకోవచ్చు." ఆమె మాటలు గ్రామంలోని ప్రతి ఒక్కరి గుండెలను తాకాయి.

**స్ఫూర్తిదాయక భవిష్యత్తు**

మోక్ష యొక్క ఈ విజయం కేవలం ఆమె కుటుంబానికి మాత్రమే కాదు, మొత్తం దూపల్లి గ్రామానికి గర్వకారణం. ప్రభుత్వ




నానమ్మతో... మోక్ష

విద్యా సంస్థల్లో చదువుకుని, ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆమె, ఇతర విద్యార్థులకు ఒక ఆదర్శంగా నిలిచింది. ఆమె ఈ ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించి, తన లక్ష్యాన్ని చేరుకోవడం, చదువు ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నిరూపించింది.మోక్ష ఇప్పుడు డాక్టర్ కావడానికి తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆమె భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలను సాధించి, తన గ్రామానికి, సమాజానికి సేవ చేయాలని కోరుకుందాం. మోక్ష విజయ గాథ ఒక కలను నిజం చేసిన కథ మాత్రమే కాదు; ఇది పట్టుదలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని నమ్మే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి! మోక్షకు అభినందనలు!

# విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి..

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్-23, తెలంగాణ ముచ్చట్లు ;** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు



తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాతంత్ర ఉద్యమ యోధుడు, సాహితీవేత్త జయప్రకాష్ ఇకలేరు

**ఏ ఎస్ రావు నగర్, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ప్రధాన కార్యకర్త, రచయిత, విద్యావేత్త పి. జయ ప్రకాష్ (80) మంగళవారం ఉదయం గుండెపోటుతో హఠాత్తుగా కన్ను మూశారు. ఆయన మరణం ప్రజా ఉద్యమ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.చిన్ననాటి కష్టాల నుంచే ధైర్యం:చిన్న వయసులోనే పోలియో వ్యాధి కారణంగా కాళ్లు దెబ్బతిన్నా, జీవితంపై ఆశలు వదలకుండా, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారు. ఆ దృఢసంకల్పమే ఆయనను సాహిత్య, విద్యా, ప్రజా ఉద్యమ రంగాల్లో ప్రత్యేక స్థానానికి చేర్చింది.ఈసీఐఎల్‌లో సేవలతో మొదలైన ప్రయాణం జయప్రకాష్ ఈసీఐఎల్‌లో ఉద్యోగం చేసి, వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఉద్యోగ జీవితంలోనే కార్మికుల కోసం విజ్ఞానాన్ని పంచే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రతి నెలా



సైక్లోస్టైల్ పత్రికలు వెలువరించి, కార్మికుల్లో చైతన్యం కలిగించడంలో ముందుండేవారు. ఆ పత్రికలు కార్మిక ఉద్యమానికి అద్దం పట్టాయి. విద్యారంగంలో స్ఫూర్తి: రిటైర్మెంట్ తరువాత అనేక విద్యాసంస్థల్లో అధ్యాపకునిగా పని చేశారు. ఆయన బోధన శైలి అనేకమంది విద్యార్థుల జీవితాలను మలుపుతిప్పింది. జ్ఞానాన్ని పంచుకోవడమే ఆయన ప్రధాన ధ్యేయం.రచయితగా విస్తారమైన కృషి :ప్రజా సమస్యలు, విద్యా సంస్కరణలు, కార్మిక హక్కులు, సామాజిక సమానత్వం వంటి అంశాలపై 100కుపైగా వ్యాసాలు రాశారు. ఇవి అనేక పత్రికల్లో ప్రచురితమయ్యాయి. విశేషం ఏమంటే, ఆయన చివరి వ్యాసం "విద్య కోసం లాంగ్ మార్చ్" మరణించిన రోజే (సెప్టెంబర్ 23) తెలుగు నాడు పత్రికలో వెలువడింది.ఉద్యమాల పట్ల అంకితభావం: ప్రజా తంత్ర ఉద్యమంలో జయప్రకాష్ ఎప్పుడూ ముందుండేవారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) లో సభ్యుడిగా పనిచేసి, పార్టీ కార్యక్రమాల్లో సక్రియంగా పాల్గొన్నారు. ఆయన భార్య అరవింద కుమారి కూడా ప్రజా ఉద్యమంలో చురుకుగా పనిచేసి, రెండు సంవత్సరాల క్రితం కన్నుమూశారు. ప్రస్తుతం కుమార్తె తన తండ్రిని అంకితభావంతో చూసుకుని సేవలందించారు.సంతాపం వెల్లువ:జయప్రకాష్ మరణం పట్ల స్ఫూర్తి గ్రూప్ నాయకులు గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, కోమటి రవి, కృష్ణమాచార్యులు, జయరాజ్, శివరామకృష్ణ, పి.బి. చారి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే సిపిఎం నేతలు జిల్లా కార్యదర్శి సత్యం, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, ఉన్నికృష్ణన్, ఎన్. శ్రీనివాస్, ఈసీఐఎల్ సహచరులు, స్నేహితులు నివాళులు అర్పించారు.అంతిమ యాత్ర:జయప్రకాష్ అంత్యక్రియలు బుధవారం ఉదయం 10-11 గంటల మధ్య లాలాపేట్ స్మశాన వాటికలో నిర్వహించనున్నారు. అంతకు ముందు ఉదయం 9 గంటలకు మౌలాలి హౌసింగ్ బోర్డు సమీపంలోని 1000 పిల్లర్స్ టవర్స్ వద్ద నివాసం నుంచి చివరి యాత్ర ప్రారంభమవుతుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తోంది..



**కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలి: ఎంపీ అర్వింద్ ఫైర్**

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**

కామారెడ్డి లో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని విమర్శించారు ఎంపీ ధర్మపూరి అర్వింద్. ఇవాళ (మంగళవారం) నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపూరి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండిరగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపూరి అర్వింద్ సవాల్ విసిరారు

# ఇక ఇంటింటా పొదుపు పండుగ

- ఈసారి దసరాకు జీఎస్టీ సంస్కరణల జోష్..
- దేశ ప్రజలకు 2.5 లక్షల కోట్ల ప్రయోజనం
- జీఎస్టీ 2.0 దేశమంతా అమల్లోకి వచ్చిన నేపథ్యంలో..
- 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' పేరిట ప్రధాని బహిరంగ లేఖ



**న్యూఢల్లీ:** జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రతి ఇంటా పొదుపు పెరిగి, వ్యాపారాలకు ఊతం లభించనుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రతి రాష్ట్రం ప్రగతిలో పరుగులు పెడుతుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచి దేశమంతా అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' పేరిట దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. నవరాత్రుల తొలిరోజు బచత్ ఉత్సవ్‌లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లోని ఇందిరా గాంధీ పార్కు ప్రాంతంలో తాను వ్యాపారులతో జరిపిన సంభాషణ ఫొటోలను 'ఎక్స్'లో ఆయన పంచుకున్నరు. ''నవరాత్రులు మొదలయ్యాయి. ప్రతి కుటుంబానికీ ఈ సందర్భంగా మంచి జరగాలని కోరుకుంటున్నాను. దసరా ఈసారి మీ ఇంటికి రెట్టింపు ఆనందాలను తీసుకురానుంది. జీఎస్టీ 2.0 అమలులోకి రావడమే ఇందుకు కారణం. ప్రతి కుటుంబంలో పొదుపు పండుగ మొదలైంది. రైతులు, మహిళలు, యువత, పేదల నుంచి మధ్యతరగతి, వ్యాపారులు, చిన్న వర్తకుల (ఎమ్ఎస్ఎమ్ఈ)ల వరకు.. సమాజంలోని ప్రతి వర్గమూ ఈ సంస్కరణలతో ప్రత్యక్షంగాను, పరోక్షంగా లబ్ధి పొందనుంది. ప్రతి ఒక్కరికీ వికాసం.. మదుపులో గొప్ప వృద్ధి.... ప్రతి రాష్ట్రమూ, ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. నాలుగు శ్లాబులుగా ఉన్న జీఎస్టీ రేట్లను రెండు శ్లాబులకు కుదించడం వల్ల సామాన్యులు వినియోగించే నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి'' అని మోదీ తెలిపారు. ఆహార ఉత్పత్తులు, ఔషధాలు, సబ్బులు, టూత్‌పేస్టలు, బీమా ఇంకా మరికొన్ని వస్తువులు, సేవలపై జీరో జీఎస్టీ లేదా ఐదుశాతం నామమాత్రం పన్ను మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వంటింటి ఖర్చులు తగ్గడం మహిళలకు ఊరటని ఇస్తోందన్నారు. గత ఐదేళ్లలో 25 కోట్లమంది దారిద్ర్యరేఖ నుంచి బయటకు వచ్చారని ప్రధాని తెలిపారు. ఆదాయ పన్నుల్లో మినహాయింపుల వల్ల 12 లక్షల వార్షికాదాయంపై పన్ను చెల్లించాల్సిన పనిలేదని, దీనివల్ల మధ్యతరగతి బలోపేతమైందని తెలిపారు. ''ఆదాయ పన్నుల్లో మినహాయింపులు, జీఎస్టీ సంస్కరణల లబ్ధిని కూడా కలుపుకొంటే దేశప్రజలకు 2.5 లక్షల కోట్ల లబ్ధి చేకూరనుంది. ఇంటి ఖర్చుల తగ్గి, పొదుపు పెరగడం వల్ల సొంతిల్లు ఏర్పాటుచేసుకోవచ్చు. కొత్త వాహనాలు, వివిధ రకాల ఉపకరణాలు కొనుగోలు చేయవచ్చు. సరదాగా కుటుంబంతో బయటకు వెళ్లి ఇష్టమైన ఆహారం తీసుకోవచ్చు. విహారయాత్రలకు ప్రణాళికలు రచించవచ్చు'' అని ప్రధాని తెలిపారు. జీఎస్టీ ప్రయాణం 2017లో మొదలయిందన్న ఆయన, సాలెగూడులా తయారైన బహు పన్నుల చెల్లింపు చిక్కుల నుంచి వ్యాపారాలకు, పౌరులకు దీనివల్ల ఊరట అందించిందన్నారు. ''ఒక దేశం ఒకే పన్ను'.. అనేది పన్నుల విధానాన్ని సరళతరం చేయడంతోపాటు ప్రజలకు గొప్ప ఊరట అందించింది. ఈ విధానం దేశాన్ని ఆర్థికంగా సమైక్యపరిచింది. కేంద్ర, రాష్ట్రాల సహకారంతో జీఎస్టీ మండలి ప్రజానుకూల విధానాలనెన్నింటినో రూపొందించింది. పొదుపును ప్రజల చేతుల్లో ఉంచింది'' అని శ్లాఘించారు. ఇదంతా 'వికసిత్ భారత్ 2047' లక్ష్యసాధనలో భాగంగా ఆత్మనిర్భర్ భారత్‌కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీఎస్టీ ఊతం ఇవ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడిన్ ఇండియా ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలను ఆయన కోరారు. ''మేడిన్ ఇండియా ఉత్పత్తులనే విక్రయించాలని దుకాణదారులను, వ్యాపారులను కోరుతున్నాను. కొనేదీ, అమ్మేదీ స్వదేశీయే కావాలి. స్థానిక ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహిస్తూ, పెట్టుబడుల వాతావరణం ఏర్పడేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి'' అని ప్రధాని మోదీ కోరారు.

**ఇండీ కూటమి అసంతృప్తి:** అశ్వినీ వైష్ణవ్ ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు, పన్నుల తగ్గింపు పట్ల ఇండీ కూటమి సంతోషంగా లేదని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో పన్నులు తగ్గించలేదని, సంస్కరణలు చేపట్టలేదని విమర్శించారు. యూపీఏ హయాంలో సిమెంట్‌పై 30% పన్ను వసూలు చేస్తే, ఇప్పుడు 18% ఉందని చెప్పారు. శానిటరీ ప్యాడ్లపై యూపీఏ ప్రభుత్వం 13 శాతం ట్యాక్స్ వేయగా, తమ ప్రభుత్వం పన్ను వసూలు చేయట్లేదని తెలిపారు. కాఫీపై పన్ను 30 నుంచి 5 శాతానికి తగ్గిందన్నారు.

# మోదీ 'స్వదేశీ' పిలుపు.. జోహోకు మారిన కేంద్ర మంత్రి..



భారత ప్రధాని నరేంద్ర మోదీ 'స్వదేశీ'కి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 'స్వదేశీ'లో భాగంగా భారతీయులందరూ వీలైనంత ఎక్కువగా స్వదేశీ వస్తువులు, సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ 'స్వదేశీ' పిలుపుపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్టవ్ స్పందించారు. తాను మైక్రోసాఫ్ట్ ప్రత్యామ్నాయం 'జోహో'కు మారుతున్నట్లు ప్రకటించారు. ఇకపై తాను స్వదేశీ ప్లాట్ ఫామ్ అయిన జోహోను మాత్రమే వాడతానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదిక ఓ పోస్టు పెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ ప్రజలందరూ స్వదేశీ వస్తువులు, సేవల్ని వినియోగించాలని కోరారు.

జోహో గురించి చెప్పాలంటే..

శ్రీధర్ వెంబు, టోనీ థామస్‌లు 1996లో జోహో కంపెనీని స్టార్ట్ చేశారు. కంపెనీ హెడ్ క్వార్టర్స్ చెన్నైలో ఉంది. ఇది సాఫ్ట్‌వేర్ ఆజ్ ఏ సర్వీస్ కంపెనీ. ఇది 55 రకాల క్లౌడ్ ఆధారిత బిజినెస్ టూల్స్‌ను అందిస్తుంది. అందులో ఈ మెయిల్, అకౌంటింగ్, హెచ్ఆర్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సీఆర్ఎమ్‌తో పాటు చాలా రకాల సేవలు భాగమై ఉన్నాయి. అమెరికాతో సంబంధాలు ఉన్నప్పటికీ జోహో 'మేడ్ ఇన్ ఇండియా' కంపెనీనే. తమిళనాడునుంచే కంపెనీకి సంబంధించిన ప్రధాన కార్యకలాపాలు సాగుతున్నాయి. దాదాపు 150 దేశాల్లో ఈ కంపెనీ కార్యకలాపాలు సాగుతున్నాయి. 100 మిలియన్ల మంది కస్టమర్లు ఉన్నారు. స్టార్టప్‌ల దగ్గరి నుంచి ఫార్చ్యూన్ 500 ఫామ్‌లు కూడా జోహో కస్టమర్లు కావటం విశేషం. మైక్రోసాఫ్ట్ ఆఫీస్ 365, గూగుల్ వర్క్ స్పేస్ అందించే సేవలను కూడా జోహో అందిస్తోంది. జోహో అందిస్తున్న సర్వీసుల్లో జోహో రైటర్, జోహో షీట్, జోహో షో, జోహో నోట్ బుక్, జోహో వర్క్ డ్రైవ్, జోహో మెయిల్, జోహో మీటింగ్, జోహో కాలెండర్ ప్రధానమైనవిగా ఉన్నాయి.

# అద్దె భవనాల నుంచి శాశ్వత విద్యా కేంద్రాల దిశగా వనపర్తి



**విద్యా రంగం బలోపేతమే లక్ష్యం ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి, సెప్టెంబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి మరో ముందడుగు వేయబడింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలకు అంగీకారం తెలిపారు.

అద్దె భవనాల్లో నడుస్తున్న పలు గురుకుల పాఠశాలలు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యమంత్రికి వివరించగా, సీఎం వెంటనే స్పందించి పాఠశాలలకు స్వంత భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు.

వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, పాలిటెక్నిక్ కళాశాల వెనుక వసతి గృహాల అభివృద్ధి, పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల, వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణాలు ఈ కార్యక్రమంలో భాగంగా ఉంటాయి. తాత్కాలిక భవనాల్లో నడుస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల మరియు బాలుర పాఠశాలలకు శాశ్వత భవనాలు త్వరలోనే నిర్మాణానికి జీవోలు జారీ కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ చర్యల ద్వారా వనపర్తి నియోజకవర్గంలో విద్యా రంగం మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి విశ్వసిస్తున్నారు.

# ప్రియుడి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న వివాహిత




- నాగోల్ పరిధిలో ఉంటున్న అనిల్‌తో మహబూబాబాద్ జిల్లాకు చెందిన మహిళకు పరిచయం
- కుమారుడికి చికిత్స కోసమని చెప్పి ప్రియుడి వద్దకు వచ్చిన మహిళ

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**

హైదరాబాద్ నగరంలో వివాహేతర సంబంధం ఒక మహిళ ప్రాణం తీసింది. ఆ మహిళ తన ప్రియుడి ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హైదరాబాద్‌లోని నాగోల్ పరిధిలో నివాసం ఉంటున్న అనిల్ నాయక్ (24) తో మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన ఒక మహిళకు (38) పరిచయం ఏర్పడిరది. ఇది క్రమంగా వివాహేతర సంబంధానికి దారితీసింది. కొద్ది రోజుల క్రితం ఆమె తన మూడేళ్ల కుమారుడికి వైద్యం చేయిస్తానని ఇంట్లో చెప్పి నాగోల్ ప్రాంతంలోని ప్రియుడి ఇంటికి వచ్చింది. రెండు రోజులుగా ఆ మహిళ ప్రియుడి ఇంట్లోనే ఉంటోంది. సంఘటన జరిగిన సమయంలో అనిల్ కూరగాయల కోసం బయటకు వెళ్ళాడు. తిరిగి ఇంటికి వచ్చేసరికి ఆ మహిళ బాత్రూంలో హ్యాంగర్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించింది. ఆమె ఆత్మహత్యకు ప్రయత్నించడం గమనించిన అనిల్ వెంటనే తలుపులు పగలగొట్టి లోపలకి వెళ్ళాడు. అప్పటికే ఆమె తుదిశ్వాస విడిచింది. చుట్టుపక్కల వారిని సహాయం కోసం పిలిస్తే పరువు పోతుందని భావించిన అనిల్, ఆమె చీరతో ఉరివేసుకుంటున్నట్లు చూసినప్పటికీ ఎవరికీ చెప్పలేదు. భయపడిన అనిల్ ఆ తర్వాత తన చేతిని కోసుకుని ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించాడు. అనంతరం అతడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. మహిళ మృతికి అనిలే కారణమని, అతడిని కఠినంగా శిక్షించాలని మహిళ కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# నగ్నంగా శ్మశానంలోకి ప్రవేశించి.. మహిళ శవాన్ని బయటకు తీసి..

మధ్య ప్రదేశ్‌లో ఓ దారుణ సంఘటన చోటుచేసుకుంది. శ్మశానంలోకి ప్రవేశించిన ఇద్దరు యువకులు రెండు సమాధుల్లోంచి శవాలను బయటకు తీశారు. ఏం చేశారో ఏమో తెలీదు కానీ, కొన్ని గంటల తర్వాత ఆ రెండు శవాలను సమాధుల బయట పడేసి పోయారు. ఇదంతా ఒంటిపై దస్తులు లేకుండానే చేశారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఖంద్వా నగరంలోని బడా ఆవార్ ప్రాంతంలో ముస్లిం కమ్యూనిటీకి చెందిన ఓ పెద్ద శ్మశాన వాటిక ఉంది. ఆదివారం రాత్రి ఓ ఇద్దరు యువకులు ఒంటి మీద దుస్తులు లేకుండా శ్మశానంలోకి ప్రవేశించారు. తాము చేసే పని ఎవ్వరికీ తెలియకుండా ఉండటానికి ఓ యువకుడు అక్కడి సీసీటీవీ కెమెరాకు అడ్డంగా గుడ్డ ముక్కను పెట్టాడు. తర్వాత శ్మశానంలో కలియతిరిగారు. రెండు రోజుల క్రితం పాతిపెట్టిన ఓ మహిళ సమాధిని తవ్వారు. శవాన్ని బయటకు తీశారు. తర్వాత ఓ పాత సమాధిని కూడా తవ్వి శవాన్ని బయటకు తీశారు. ఆ రెండు శవాలను బయటకు తీసి వారు ఏం చేశారో అంతుచిక్కని మిస్టరీగా మిగిలిపోయింది. ఆ ఇద్దరు యువకులు కొన్ని గంటల తర్వాత రెండు శవాలను సమాధుల బయట పడేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం శ్మశానం వైపు వచ్చిన ఓ వ్యక్తి శవాలు బయట పడి ఉండటం చూశాడు. వెంటనే ఊర్లో వాళ్లకు సమాచారం ఇచ్చాడు. నిమిషాల్లో పెద్ద సంఖ్యలో జనం శ్మశానానికి చేరుకున్నారు. పోలీసులకు కూడా సమాచారం వెళ్లింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడి పరిస్థితి సమీక్షించారు. గ్రామస్తులు మళ్లీ ఆ రెండు శవాలను సమాధుల్లో పాతిపెట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరా ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులను విచారిస్తున్నారు. కాగా, గత మే 20వ తేదీన కూడా ఆ శ్మశానంలో ఇలాంటి సంఘటన ఒకటి చోటుచేసుకుంది. అప్పుడు ఏకంగా ఆరు సమాధుల్ని దుండగులు తవ్వి శవాలను బయటకు తీశారు. దీంతో భయపడిపోయిన ముస్లిం కమ్యూనిటీ శ్మశానంలో సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసింది.





## కోల్‌కతాలో భారీ వర్షం.. అయిదుగురు మృతి..

కోల్‌కతా: కోల్‌కతాలో సోమవారం రాత్రంతా భారీ వర్షం కురిసింది. దీంతో నగరంలోని వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వర్షాల వల్ల కోల్‌కతాలో అయిదుగురు మృతిచెందారు. మహానాయక్ ఉత్తమ్ కుమార్, రబీంద్ర సరోబర్ స్టేషన్ మార్గంలో నీరు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారు. ప్రయాణికుల క్షేమం కోసం షాహిద్ ఖుదిరామ్, మైదాన్ స్టేషన్ల మధ్య మెట్రో సర్వీసులను నిలిపివేశారు. దక్షిణేశ్వర్, మైదాన్ స్టేషన్ల మధ్య ట్రంక్ సర్వీసులు నడుస్తున్నాయి. నీరు నిలిచిన ప్రదేశంలో పంపుల ద్వారా తొలగిసత్ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో రైల్వే ట్రాక్, షాపులు నీట మునిగాయి. హౌరా ప్రాంతంలో కూడా వర్షం వల్ల అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి.



## ల్యాండిరగ్ గేర్‌లో దాక్కొని ఢిల్లీకి అఫ్గాన్ బాలుడు..

న్యూఢల్లీ: విమానం చక్రాల వద్ద ఉండే ల్యాండిరగ్ గేర్ కంపార్ట్‌మెంట్ లోపల దాక్కుని ఓ అఫ్ఘానిస్థాన్ బాలుడు(13) ఆదివారం కాబుల్ నుంచి ఢల్లీ చేరుకున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన వెంటనే ఆ బాలుడిని అఫ్గాన్‌కు పంపించి వేసినట్లు సోమవారం అధికారులు వెల్లడిరచారు. దయం నంబర్ ఆర్‌క్యూ 4401 విమానం చుట్టూ తిరుగుతున్న ఓ బాలుడిని గుర్తించిన కేఏఎం ఎయిర్‌లైన్స్ అధికారులు వెంటనే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించారు. ఆ విమానం ల్యాండిరగ్ అయి అప్పటికి అరగంట మాత్రమే అయింది. విమానంలోని వెనుక సెంట్రల్ ల్యాండిరగ్ గేర్ కంపార్ట్‌మెంట్ లోపల దాక్కుని తాను ప్రయాణించినట్లు ఆ బాలుడు వెల్లడిరచాడు.




## మావోయిస్టులకు భారీ షాక్..

### ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు మృతి!

ఛత్తీస్‌గఢ్, : కేంద్రకమిటీ నాయకులు నేలకొరుగుతున్నారు. సాయుధ దళాలు చెల్లాచెదురవుతున్నాయి. దట్టమైన అడవుల్ని భద్రతాదళాలు జల్లెడ పడుతున్నాయి. వార్ వన్‌సైడ్ అన్నట్లుంది మావోయిస్టుల ఏరివేత. చూస్తుంటే డెడ్‌లైన్ కంటే ముందే ఆపరేషన్ కంప్లీట్ చేసేలా ఉంది కేంద్ర హోంశాఖ. ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ తుపాకులు గర్జించాయి. నారాయణ్‌పూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు హతమయ్యారు. కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా, కట్టా రామచంద్రా రెడ్డి అలియాస్ వికల్ప్ ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టులకు మరో గట్టి దెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు అలియాస్ బసవరాజు ఎన్‌కౌంటర్ తర్వాత రెట్టించిన ఉత్సాహంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తున్నాయి. పక్కా సమాచారంతో మావోయిస్టులను రౌండప్ చేస్తున్నాయి. మావోయిస్టుల ఏరివేతపై సంచలన ట్వీట్ చేశారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. అగ్రనాయకులను ఏరివేశామని.. మిగతా వాళ్లని కూడా అంతం చేస్తామని ప్రకటించారు. 2026 మార్చి 31. దేశాన్ని మావోయిస్టు రహితంగా మార్చేందుకు కేంద్ర హోంశాఖ పెట్టుకున్న డెడ్‌లైన్ ఇది. కానీ ఈలోపే ఆ పని పూర్తిచేస్తాం అన్నట్లుంది భద్రతా బలగాల దూకుడు. ఆపరేషన్ కగార్‌తో పాటు ఇటీవల కర్రెగుట్టల్లో కూంబింగ్‌తో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. చర్చలకు సిద్ధమని మావోయిస్టులు అంటున్నా.. అందుకు సిద్ధంగా లేమని సంకేతాలిస్తోంది కేంద్రం. అన్ని వైపులనుంచి దిగ్బంధించి మావోయిస్టులను సమూలంగా ఏరివేయాలన్న లక్ష్యంతో ఉంది. మావోయిస్టులతో చర్చించాలని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పాటు, నక్సల్స్ సానుభూతిపరులు డిమాండ్ చేస్తున్నారు. కానీ కేంద్రం దానికి సిద్ధంగా లేదని అమిత్‌షా ట్వీట్‌తో తేలిపోయింది. చర్చల ప్రతిపాదనని కేంద్రం కనీసం పట్టించుకోవడం లేదంటున్నారు పౌరహక్కుల నేతలు. మావోయిస్టు కేంద్ర నాయకత్వంపై కేంద్ర బలగాలు గురిపెట్టాయి. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు సెంట్రల్ కమిటీ దాదాపు ఖాళీ అయింది. ఆపరేషన్ కగార్ మొదలు పెట్టిన తర్వాత ఇప్పటి దాకా మావోయిస్టు కేంద్ర కమిటీలో 11 మంది కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. దీంతో సెంట్రల్ కమిటీలో ఇప్పుడు మిగిలింది ఇక ఏడుగురే. అందుకే ఊపిరిపీల్చుకునే అవకాశం ఇవ్వకుండా ముప్పేటదాడి చేస్తున్నాయి భద్రతా బలగాలు.

# కూతురు ముందే భార్యను పొడిచి చంపిన భర్త



కర్నాటకలో దారుణం జరిగింది. 32 ఏళ్ల మహిళను ఆమె భర్త చంపేశాడు. 12 ఏళ్ల కూతురు ముందే పొడిచేశాడు. ఈ ఘటన స్థానిక బస్టాండులో జరిగింది. బాధితురాలను రేఖగా, నిందితుడిని లోహితస్వగా గుర్తించారు. ఆ ఇద్దరూ కొన్నాళ్లు సహజీవనం చేశారు. మూడు నెలల క్రితమే వాళ్లు పెళ్లి చేసుకున్నారు. దీనికి పూర్వమే రేఖ గతంలో పెళ్లి చేసుకున్నది. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మొదటి భర్త నుంచి ఆమె వేరుగా ఉంటోంది. లోహితస్వ కూడా విడాకులు తీసుకున్న వ్యక్తే. అయితే రెండో పెళ్లి చేసుకున్న తర్వాత ఇద్దరూ కిరాయి తీసుకుని కలిసి ఉంటున్నారు. రేఖ పెద్ద కూతురు ఆమెతోనే ఉంటోంది. చిన్న కూతురు మాత్రం రేఖ పేరెంట్స్ వద్ద ఉంటోంది. రెండో పెళ్లి చేసుకున్న తర్వాత రేఖ, లోహితస్వ.. కర్నాటకలోని సిర పట్టణం నుంచి బెంగుళూరుకు మకాం మార్చారు. తాను జాబ్ చేస్తున్న కాల్ సెంటర్‌లోనే రేఖ తన భర్తకు డ్రైవర్ ఉద్యోగం ఇప్పించింది. కానీ కొన్నాళ్ల నుంచి రేఖపై భర్తకు అనుమానాలు పెరిగాయి. మరో వ్యక్తితో సన్నిహితంగా ఉంటున్నందుకు ఆగ్రహించాడు. అయితే లోహితస్వ అకస్మాత్తుగా అటాక్ చేశాడు. బస్ స్టాప్ వద్ద కూతురితో కలిసి వేయిటింగ్ చేస్తున్న రేఖపై కత్తితో దాడి చేశాడు. డజన్ల సార్లు పొడిచేశాడు. ఆ తర్వాత ఆ స్పాట్ నుంచి పరారీ అయ్యాడతను. స్థానికలు ఆమెను సమీప ఆస్పత్రికి తీసుకెళ్లినా, గాయాల వల్ల ఆమె ప్రాణాలు కోల్పోయింది. కామాక్షిపాల్యా పోలీసు స్టేషన్‌లో మర్డర్ కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# 23 నెలల తర్వాత జైలు నుంచి విడుదలైన ఆజంఖాన్



సీతాపూర్: సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ ఆజంఖాన్ ఉత్తరప్రదేశ్ సీతాపూర్ జైలు నుంచి మంగళవారంనాడు విడుదలయ్యారు. 23 నెలలు జైలులో గడిపిన అనంతరం బెయిలుపై ఆయన బయటకు వచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే ఆయన విడుదల కావాల్సి ఉన్నప్పటికీ లీగల్ ప్రక్రియ కారణంగా జాప్యం తలెత్తింది. కోర్టు విధించిన జరిమానా కట్టకపోవడంతో జాప్యం తలెత్తినట్టు జైలు అధికారులు తెలిపారు. ఆజంఖాన్‌ను రిసీవ్ చేసుకునేందుకు ఆయన కుమార్ అదీబ్ ఆజంఖాన్, పెద్దఎత్తున మద్దతుదారులు ఉదయం 9 గంటలకు జైలు గేట్ల దగ్గరకు చేరుకున్నారు. అయితే వారిని బయటే వేచిచూడాలని పోలీసులు అధికారులు చెప్పారు. ఉదయం పేపర్ వర్క్ సమయంలో రాంపూర్ కోర్టులో పెండిరగ్‌లో ఉన్న కేసుకు సంబంధించి ఆయన జరిమానా చెల్లించలేదని అధికారులు గుర్తించారు. ఆ కేసులో రెండు సెక్షన్ల కింద రూ.3,000, రూ.5,000 జరిమానా పడిరది. ఉదయం 10 గంటలకు రాంపూర్ కోర్టు తెరిచిన వెంటనే జరిమానా కట్టి, ఆ విషయాన్ని ఫ్యాక్స్ ద్వారా సీతాపూర్ జైలుకు తెలియజేయడంతో ఆజంఖాన్ జైలు బయటకు వచ్చారు. ఖాన్ విడుదలకు ముందు సీతాపూర్ సిటీలో సెక్షన్ 144 విధించారు. క్వాలిటీ బార్ భూఆక్రమణ కేసులో ఈనెల 18న అలహాబాద్ హైకోర్టు ఆజంఖాన్‌కు బెయిలు మంజూరు చేసింది. రాంపూర్ దుంగార్‌పూర్ కాలనీలో నివాసులను బలవంతంగా ఖాళీచేయించారనే ఆరోపణకు సంబంధించిన మరో కేసులో కూడా సెప్టెంబర్ 10న ఆయనకు హైకోర్టు బెయిలు ఇచ్చింది. కాగా, రోడ్డు దిగ్బంధం, ప్రజాఆస్తుల విధ్వంసానికి సంబంధించిన 17 ఏళ్ల క్రితం నాటి కేసులో ఆజంఖాన్‌ను ఎంపీఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా ఈ ఏడాది మొదట్లో ప్రకటించింది. జస్వంత్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎన్నికైన ఆజంఖాన్ బహుజన్ సమాజ్ వాదీ పార్టీలో చేరుతారనే ఊహాగానాలు ఉన్నాయి. అయితే అవన్నీ అబద్ధాలేనని, సమాజ్‌వాదీ పార్టీ పూర్తిగా తనవెంటనే ఉందని ఆయన తెలిపారు.

# విగ్రహాల కోసం ప్రజల డబ్బు వాడొద్దు..

### ప్రభుత్వానికి షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు..



తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎమ్‌కే ప్రభుత్వానికి భారత అత్యున్నత న్యాయస్థానం షాక్ ఇచ్చింది. ప్రభుత్వ ప్రతిపాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. విగ్రహాల ఏర్పాటు కోసం ప్రజల సొమ్మువాడొద్దని ఆదేశించింది. ‘మీ మాజీ నాయకులను కీర్తించటం కోసం ప్రజా ధనాన్ని ఎందుకు వాడుతున్నారు. ఇందుకు అనుమతి లేదు’ అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, ప్రశాంత్ కుమార్ మిశ్రా స్పష్టం చేశారు. తమిళనాడు ప్రభుత్వం తిరునెల్వేలి జిల్లా వల్లియూర్ కూరగాయల మార్కెట్ ప్రవేశ ద్వారం ముందు దివంగత నేత కరుణానిధి విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కొన్ని నెలల క్రితమే విగ్రహ ఏర్పాటు పనులు మొదలయ్యాయి. ప్రభుత్వం 30 లక్షల దాకా ఖర్చు పెట్టింది. అయితే, ఇలాంటి సమయంలో విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. విచారణ జరిపిన హైకోర్టు పిటిషన్‌కు సానుకూలంగా స్పందించింది. పబ్లిక్ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకూడదని హైకోర్టు పేర్కొంది. కొన్ని సందర్భాల్లో విగ్రహాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపింది. విగ్రహ ఏర్పాటును ఆపాలని తీర్పునిచ్చింది. అయితే, ప్రభుత్వం హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా, ఈ పిటిషన్‌పై ఇద్దరు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు బెంచ్ విచారణ జరిపింది. మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు బెంచ్ మద్దతు ఇచ్చింది. ప్రభుత్వంపై మండిపడిరది. మాజీ నాయకులను కీర్తించటం కోసం ప్రజా ధనాన్ని ఎలా వాడతారని జస్టిస్ విక్రమ్ నాథ్, ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రశ్నించారు. విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వటం కుదరదని స్పష్టం చేశారు. స్పెషల్ లీవ్ పిటిషన్‌ను వెంటనే వెనక్కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఊరట కావాలనుకుంటే.. అదీ అవసరం అనుకుంటేనే హైకోర్టును ఆశ్రయించాలని సూచించారు.

# రేయ్, రేయ్ అవేం పిచ్చి పనులు రా..



సోషల్ మీడియాలో వైరల్ అయ్యే కొన్ని దృశ్యాలు జనాలను తీవ్ర భయాందోళనకు, ఆశ్చర్యానికి గురిచేస్తాయి. తాజాగా కొందరు పిల్లలకు సంబంధించిన అలాంటి వీడియోనే జనాలను ఆశ్చర్యానికి గురిచేసింది. నీటి మధ్యలో ఉన్న ఒక స్థంభంపైకి ఎక్కిన కొందరు పిల్లలు ఏకంగా హైటెన్షన్ వైర్లను పట్టుకొని ఊయల ఊగినట్టు ఊగారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ వీడియో ప్రకారం.. ఒక కాలువలో భారీగా నీరు ప్రవహిస్తుంది. ఆ కాలువ మధ్యలో ఒక విద్యుత్ స్తంభం ఉంది. కాలువలో ఈతకొట్టేందుకు వెళ్లిన కొందరు యువకులు.. అక్కడే ఉన్న విద్యుత్ స్థంభాన్ని చూశారు. ఇక దానిపై ఎక్క నీటిలో దూకేందుకు ప్రయత్నించారు. కొంతమంది పిల్లలు అయితే ఏకంగా విద్యుత్ స్తంభంపైకి ఎక్కి హైటెన్షన్ వైర్లను పట్టుకొని వేలాడుతూ నానా హంగామా చేశారు. తర్వాత కొట్టిసేపటి దాని పట్టుకొని కాలువలోకి దూకాడు. అతని వెంటనే మరో యువకుడు కూడా ఇలానే చేశాడు. అయితే ఇది కొందరు స్థానికులు షాక్‌కు గురయ్యారు. ఒకవేళ సడెన్‌గా ఆ హటెన్షన్ వైర్లలో కరెంట్ పాస్ అయితే పరిస్థితి ఏమిటి.. వారు అక్కడే బూడిదైపోతారు కదా అనే భయాందోళన వ్యక్తం చేశారు. అయితే అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు ఈతతంగాన్నంత వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇది కాస్తా ఇప్పుడు ట్రెండిరగ్ మారింది. ఈ వీడియో చూసిన చాలా మంది.. ఎప్పుడు ఇలాంటి ప్రాణాంతకమైన పనులు చేయకూడదని.. వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని కామెంట్స్ చేశారు. అయితే ఈ సంఘటన ఎక్కడ జరిగిందనే దాని గురించి మాత్రం ఎటువంటి సమాచారం అందుబాటులో లేదు. సోషల్ మీడియాలో ఈ వీడియో పోస్ట్ యూజర్ కూడా లోకేషన్ మెన్షన్ చేయలేదు.

# బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు హాజరైన యువరాజ్ సింగ్



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ హాజరయ్యాడు. బెట్టింగ్ యాప్ 1 కేసులో దర్యాప్తు కొనసాగుతున్న విషయం తెలిసిందే. 43 ఏళ్ల యువీ తెలుపు రంగు టీషర్ట్, పాంట్‌లో ఈడీ ఆఫీసుకు వచ్చాడు. సెంట్రల్ ఢల్లీలో ఉన్న ఈడీ కార్యాలయానికి 12 గంటలకు చేరుకున్నాడు. తన లీగల్ బృందంతో యువీ ఈడీ ఆఫీసుకు వెళ్లాడు. మాజీ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. పీఎంఎల్‌ఏ కేసులో యువీని ప్రశ్నించారు. ఇదే కేసులో ఇన్‌ఫ్లుయెన్సర్ అన్వేషి జైన్ కూడా ఇవాళ ఈడీ ముందు హాజరయ్యాడు. ఇప్పటికే ఈ కేసులో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్, రాబిన్ ఊతప్పలను ఈడీ ప్రశ్నించింది. టీఎంసీ మాజీ ఎంపీ, నటుడు మిథున్ చక్రవర్తి, బెంగాలీ నటుగు అన్‌కుష్ హాజ్రాలను కూడా కొన్ని వారాల క్రితమే ఈడీ విచారణ చేపట్టింది. బెట్టింగ్ యాప్ కేసులో బుధవారం ఫిల్మ్ స్టార్ సోనూ సూద్‌ను కూడా ఈడీ విచారించనున్నది. 1 బెట్టింగ్ యాప్ ద్వారా కోట్లల్లో స్కామ్ చేసి ప్రజల్ని మోసం చేస్తున్నారని ఈడీ ఆరోపిస్తున్నది. పన్నులు కట్టకుండా ఎగవేస్తున్నారని ఈడీ పేర్కొన్నది. 1%ఇదీవ్% బెట్టింగ్ యాప్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్నది. ఆ బుక్‌మేకర్ సంస్థ సుమారు 18 ఏళ్లుగా బెట్టింగ్ ఇండస్ట్రీలో వ్యాపారం చేస్తున్నది. కస్టమర్లు వేల రకాల క్రీడలపై బెట్టింగ్ పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ కంపెనీకి చెందిన వెబ్‌సైట్ , యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంటుంది. బెట్టింగ్ యాప్ కేసులో మరికొంత మంది క్రీడాకారులు, మూవీ నటులు, ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలను ప్రశ్నించనున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




## 'మేరా దేశ్ పహ్లే' ప్రీమియర్‌లో జాన్వీకపూర్

భారత ప్రధాని నరేంద్రంమోదీపై ప్రశంసల వర్షం కురిపించారు బాలీవుడ్ నటి జాన్వీ కపూర్. ఆయన నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని ఆమె పేర్కొన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు. జాన్వీ కపూర్ మాట్లాడుతూ 'ఈ వేదికపై నేనూ ఉండటం చాలా ఆనందంగా ఉంది. మన దేశంలో ఉన్న అందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయ నాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో రూపొందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.



## షూటింగ్‌లో నాలుగు సార్లు ప్రమాదం జరిగింది.. దేవుడే నన్ను బ్రతికించాడన్న కాంతార హీరో..

ప్రముఖ కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార చాప్టర్ 1' సినిమా రిలీజ్‌కు ముందే భారీ అంచనాలు క్రియేట్ చేస్తోంది. సెప్టెంబర్ 22న విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.ఈ నేపథ్యంలో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో చిత్రబృందం మీడియాతో మాట్లాడిరది. ఇందులో రిషబ్ శెట్టి వివిధ అంశాలపై స్పందించగా, ఒక వివాదాస్పద పోస్టర్ చర్చకు తెరలేపింది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న ఓ పోస్టర్‌లో, ''కాంతార సినిమాను చూడటానికి వచ్చేవారు మాంసాహారం తినకూడదు, మద్యం సేవించకూడదు, పొగ తాగకూడదు'' అనే వివాదాస్పద వ్యాఖ్యలు ప్రచారం కావడంతో దానికి సంబంధించి రిషబ్ శెట్టిని విలేకరులు ప్రశ్నించారు. అది పూర్తిగా నకిలీ పోస్టర్. మా ప్రొడక్షన్ హౌస్‌కు దానికి ఎటువంటి సంబంధం లేదు. ఎవరో కావాలనే నకిలీగా తయారుచేసిన పోస్టర్ అది. మా దృష్టికి వచ్చిన వెంటనే వారు తొలగించి క్షమాపణలు చెప్పారు అని వివరించారు. ఈ విషయాన్ని కొంత మంది తప్పుదు దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారని చెప్పిన రిషబ్ శెట్టి, ''ప్రతి ఒక్కరికి వారి ఆహార అలవాట్లు, జీవనశైలి ఉంటాయి. వాటిని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. సినిమా ఓ ట్రెండ్‌గా మారినప్పుడు, కొందరు తమ స్వంత ఆలోచనలతో వాటిని వక్రీకరించే ప్రయత్నం చేస్తారు. సోషల్ మీడియాలో వైరలవ్వాలన్నదే వారి ఉద్దేశం అన్నారు. సినిమా ప్రారంభంలో చాలా మంది కొన్ని ప్రతిజ్ఞలు చేశారని పోస్టర్స్ బయటకు వచ్చాయి.అందులో టీమ్ అంతా మద్యం, ధూమపానానికి దూరంగా ఉండనున్నట్టు రాసి ఉంది. వాటిపై కూడా రిషబ్ శెట్టి క్లారిటీ ఇస్తూ ఫేక్ అని కొట్టిపడేశారు. ఇక షూటింగ్ సమయంలో తాను నాలుగు సార్లు ప్రమాదం బారిన పడ్డట్టు చెప్పుకొచ్చారు. ఆ సమయంలో తాను చనిపోయేవాడినని, ఆ దేవుడే నన్ను కాపాడాడు. ఆయన వల్లే ఈ సినిమా షూటింగ్ సక్సెస్ ఫుల్‌గా ముగిసింది అని రిషబ్ శెట్టి స్పష్టం చేశారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో కొన్ని శాంపిల్స్ మాత్రమే చూపించి అసలైన స్టఫ్ దాచిపెట్టరేమో అనే అనుమానం కొందరిలో కలుగుతుంది.



## చిరంజీవి, పవన్ కల్యాణ్‌లపై రామ్ గోపాల్ వర్మ షాకింగ్ ట్వీట్..

మాజీ సీఎం జగన్ ను అమితంగా అభిమానిస్తాడు టాలీవుడ్ సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. అందుకే ఆయన జీవిత కథ ఆధారంగా వ్యూహం సినిమాను కూడా తెరకెక్కించాడు. ఇదే క్రమంలో జనసేన అధినేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను విమర్శిస్తూ పరోక్షంగా ట్వీట్స్ వేసేవాడు. అయితే తాజాగా మరోసారి మెగాఫ్యామిలీ గురించి ఒక ట్వీట్ పెట్టాడు రామ్ గోపాల్ వర్మ. అది ఇప్పుడు వైరల్ గా మారింది. మెగా స్టార్ చిరంజీవి సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 47 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు చిరంజీవి.. ' 22 సెప్టెంబర్ 1978 'కొణిదెల శివ శంకర వరప్రసాద్' అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రం ద్వారా మీకు పరిచయమై నేటికి 47 ఏళ్లయింది. నటుడిగా నాకు ప్రాణం పోసి, మీ అన్నయ్యగా, కొడుకుగా, కుటుంబసభ్యుడిగా, మెగాస్టార్‌గా నన్ను అనుక్షణం ఆదరించి అభిమానించిన తెలుగు సినీ ప్రేక్షకులకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను' అని ట్వీట్ లో రాసుకొచ్చారు మెగాస్టార్. చిరంజీవి ట్వీట్ కు స్పందించిన పవన్ కల్యాణ్ తన అన్నయ్యకు అభినందనలు చెబుతూ ఒక పోస్ట్ పెట్టారు. 'ఈ 47 ఏళ్ల ప్రయాణంలో అన్నయ్య ఎంత ఎదిగినా ఒదిగే ఉన్నాడు. మా పెద్దన్నయ్య పుట్టుకతోనే ఫైటర్ అని, ఆయన కోరుకుంటే తప్ప రిటైర్‌మెంట్ ఉండదని' పవన్ చిరంజీవికి విషెస్ చెప్పారు. చిరంజీవి పవన్ కల్యాణ్ ట్వీట్లపై స్పందించిన రామ్ గోపాల్ వర్మ.. 'మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ ఒక మెగా పవర్ అందించినట్లే అవుతుంది. అదే ఈ శతాబ్దపు మెగా పవర్ సినిమా అవుతుంది' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరలవుతోంది. దీనిపై నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు.



## కామెడీ బతికితే అందరూ హ్యాపీ!

ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహారా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మిత్రమండలి'. విజయేందర్ ఎస్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో 'జంబర్ గింబర్ లాలా..' అంటూ సాగే మూడో గీతాన్ని ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. తమ జీవితం ఎలా ఉన్నా అందరినీ నవ్వించాలనే లక్ష్యంతో కమెడియన్స్ పనిచేస్తుంటారని, కామెడీ బతికితే అందరూ ఆనందంగా ఉంటారని అన్నారు. తాను బ్రహ్మానందానికి ఏకలవ్య శిష్యుడినని, ఈ సినిమాలో ఆయనతో కలిసి నటించడంతో కల నిజమైందని ప్రియదర్శి తెలిపారు. ప్రేక్షకుల ముఖాలపై నవ్వులు పూయించడానికే ఈ సినిమా తీశామని బన్నీ వాసు అన్నారు. బ్రహ్మానందంగారి 'జంబర్ గింబర్ లాలా' అనే పాపులర్ డైలాగ్‌తో ఈ పాట చేసి ఆయన పట్ల అభిమానాన్ని చాటుకున్నామని సంగీత దర్శకుడు ఆర్.ఆర్.ధృవన్ పేర్కొన్నారు.




## ప్రేమలో రెండోసారి

రమణ సాకే, వనిత గౌడ జంటగా నటిస్తున్న చిత్రం 'ప్రేమలో రెండోసారి'. సత్య మార్క దర్శకుడు. సిద్ధ క్రియేషన్ పతాకంపై నీరజ లక్ష్మి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఈ భూమి ఉన్నంత వరకు ప్రేమకు మరణం లేదనే హృద్యమైన పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారని అన్నారు. నేటి యువత మెచ్చే చిత్రమిదని, అక్టోబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు సత్య మార్క పేర్కొన్నారు. జబర్దస్త్ శ్రీను, బాబీ, దుర్గారావు, జబర్దస్త్ ఫణి, సతీష్‌సారపల్లి తదితరులు ఈ చిత్ర తారాగణం.

## నేటి నుండి థియేటర్స్‌లోకి 'వైబ్ ఉంది' సాంగ్!

యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ ''మిరాయ్'' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించకపోవడం ఆ నిరాశకు కారణమైంది.




యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చిన వారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించబోతున్నట్టు తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్ ఎక్కిస్తున్న తమన్నా..

గ్లామర్ షో చేయడం మొదలుపెడితే నాకంటే బాగా ఎవరూ చేయలేరు అంటున్నారు తమన్నా. ఈ బ్యూటీ పెంచేస్తున్న హీట్‌కు థర్మామీటర్లు సైతం పేలిపోతున్నాయి. ఈమె గ్లామర్ షోతో సోషల్ మీడియా హీట్ ఎక్కిపోతుంది. ఇంతకంటే డోస్ పెంచదు అన్న ప్రతీసారి.. దానికి మించి పెంచేస్తూ వేడి రాజేస్తున్నారు మిల్కీ బ్యూటీ. తాజాగా మరోసారి ఇదే చేసారీమే. చూస్తున్నారుగా.. తమన్నా లేటెస్ట్ వీడియో సాంగ్..! ఈ ఒక్క పాటతో యూ ట్యూబ్ మాత్రమే కాదు.. సోషల్ మీడియా కూడా తగలబడిపోతుంది. ఈమె గ్లామర్ షో చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో వచ్చిన ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్ కోసం నెక్ట్స్ లెవల్ గ్లామర్ షో చేసారు మిల్కీ బ్యూటీ.తమన్నా గ్లామర్ షో చేయడం ఇదేం కొత్త కాదు.. కానీ ఇంతగా రెచ్చిపోవడం మాత్రం ఇదే తొలిసారి. బాలీవుడ్‌లో రోజురోజుకీ పెరుగుతున్న పోటీ తట్టుకోవాలంటే.. ఈ మాత్రం షో తప్పదంటున్నారు మిల్కీ బ్యూటీ. గఫూర్ సాంగ్ మాత్రమే కాదు.. ఈ మధ్య బాలీవుడ్‌లో ఏ సాంగ్ చేసినా కూడా పీక్స్‌లో రెచ్చిపోతున్నారు తమన్నా. పైగా తమన్నా స్పెషల్ సాంగ్ చేస్తే తమ సినిమా హిట్ అని భావిస్తున్నారు మేకర్స్. ఇదే వెబ్ సిరీస్‌ల వరకు వచ్చింది కూడా..! కెరీర్ మొదట్నుంచీ గ్లామర్ షో చేసినా హద్దుల్లో ఉన్న తమన్నా. ఈ మధ్య ఇంటిమేట్ సీన్స్‌కు కూడా ఓకే అనేస్తున్నారు. ఇప్పుడున్న పోటీలో ఉనికి చాటుకోవడం కోసం సిద్ధంగా ఉండాల్సిందే అంటున్నారు ఈ బ్యూటీ.

Printed Published and Owned by RAJESH BOLLEPAKA Printed at Amulya Publications and Printers Graphics.H.No:2-19/1 Thatikayala Dharmasagar, Hanmakonda.506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda 506151 Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710. Contact:9493669669 Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in